# అపొస్తలుల వాక్యముచే చంపబడుచున్న మెస్సియా శత్రువులు మీరేనా?

*"మరియు నేను తమ్మును ఏలుటకు ఇష్టము లేని నా శత్రువులను ఇక్కడికి తీసికొనివచ్చి నాయెదుట సంహరించుడని చెప్పెను" లూకా 19:27.* "మెస్సియా" వారు ఆజ్ఞాపించినట్లు ఆ సమయంలో అపొస్తలులు “మెస్సియా” బోధలను నమ్మని, అంగీకరించని ఇశ్రాయేలీయులను తీసుకొని వచ్చి అయన ఎదుట చంపలేదు. కనుక లూకా 19:27 లోని వాక్యం శరీర సంబంధమైనది కాదని ఆత్మసంబంధమైనదని ఋజువైనది. ఆత్మసంబంధముగా అపొస్తలులు “మెస్సియా” వారి శత్రువులను ఎలా చంపారో ఋజువులు చూద్దాం. "మెస్సియా" వారి శత్రువులెవరో తెలుసుకొందాం.

**“మెస్సియా” వారి శత్రువులు (లూకా 19:27):**

**(1).** మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు (విరోధి) వచ్చి గోధుమల మధ్య గురుగులు విత్తిపోయెను .... ఇది శత్రువు చేసిన పని (మత్తయి. 13:24-39; అపో.కా. 15:24; 20:39-31; రోమా 16:17-18; 2 కొరింథీ. 11:4, 13-15; గలతీ. 1:6-10; కొలొస్స. 2:8; 1 పేతురు 2:8; యూదా 3-19; 2 పేతురు 2:1-22; హెబ్రీ. 13:9; 1 యోహాను 4:1-6 మొ.వి).

**(2).** ...... అపవాది కుమారుడా, సమస్త నీతికి విరోధి (శత్రువు) నీవు ప్రభువు యొక్క తిన్నని మార్గము చెడగొట్టుట మానవా?...... అపో.కా. 13:4-12.

**(3).** .......... వ్యభిచారులారా, వ్యభిచారిణులారా (KJV) ఈ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి ఎవడు ఈ లోకంతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును ..... యాకోబు 4:4-10.

**(4).** నిజాన్ని బోధిస్తే శత్రువు లగుతాము - గలతీ. 4:12-20.

**(5).** శత్రువు బలమంతటి మీద అధికారము ఇచ్చియున్నాను ... (లూకా 10:17-24).

**గమనిక-1:** 70 మంది పరిచర్య ఇంకా ప్రారంభము కాలేదు (లూకా 10:1-12).

**గమనిక-2:** లోకము అంటే లోకము లోని శరీరాశ, నేత్రాశ, జీవపుడంబాలని అనగా లోక ఆచారాలని, లోక కోరికలని 1 యోహాను 2:12-17 చెప్పుచున్నది.

పైనున్న వాటిని పరిశీలిస్తే సాతాను, వాని సేవకులు (పాములు, తేళ్లు - లూకా 10:19) "మెస్సియా వారి శత్రువులని", దేవుని వాక్యానికి వ్యతిరేకంగా మాట్లాడే వారంతా "మెస్సియా వారి శత్రువులని" స్పష్టముగా ఋజువైనది. ఈ క్రింది బోధలను పాటించేవారిని, ఈ క్రింది లోక ఆచారాలను పాటించేవారిని "మెస్సియా వారి శత్రువులని" నిర్ధారించండి. ఆ శత్రువులంతా ఆత్మీయముగా ఆనాటి నుండి

ఈనాటివరకు చంపబడుచున్నారని గ్రహించండి. ఆ శత్రువులు మీరే అయితే - మీరు ఆత్మీయంగా చనిపోయారో లేక బ్రతికి ఉన్నారో చూసుకొండి.

**గమనిక-3:** వాక్యాన్ని ఉన్నది ఉన్నట్టుగా (ఎఫెసీ. 4:20-21) నమ్మితే మీరు సత్యాన్ని గ్రహించలేరు. ఏలయనగా (a). దేవుని వాక్యం - ఛాయ గా వ్రాయబడినది (హెబ్రీయులకు 10:1).

(b). దేవుని వాక్యం - అలంకారము గా వ్రాయబడినది (గలతీ. 4:24-31).

(c). దేవుని వాక్యం - ఉపమానము గా వ్రాయబడినది (మత్తయి 13:10-15).

(d). దేవుని వాక్యం - మర్మము గా వ్రాయబడినది (1 కొరింథీ. 2:7-14; కొలొస్స. 2:1-7; ఎఫెసీ. 3:3)

(e). దేవుని వాక్యం - సామెత గా వ్రాయబడినది (యోహాను 16:25; ని.కా. 23:120-21).

(f). దేవుని వాక్యం - దృష్టాంతము గా వ్రాయబడినది (1 కొరింథీ. 10:11)

(g). దేవుని వాక్యం - స్పష్టము గా వ్రాయబడినది (ని.కా. 20:1-6; కీర్తనలు 119:140).

దేవుడు అభ్యంతర బండలను వేశారు (యిర్మియా 6:21; యెహేజ్కెలు 3:20; రోమా 9:33), అవి తగిలితే ఆత్మీయముగా చస్తారు జాగ్రత్త (యిర్మియా 6:21 = రోమా 9:32-33).

## మెస్సియా వారి శత్రువులు ఎలాంటివారో నిర్ధారణ చేయుట:

**(1).** "యావె" (యెహోవ) వారు "యాషువ" (యేసు) వారు కాదని బోధించే వారంతా "మెస్సియా వారి శత్రువులు". కనుక పరలోకంలో "యావె" వారి సింహాసనము కుడి ప్రక్కన "యాషువ" (యేసు) వారు ఉన్నారని నమ్మే వారంతా - "మెస్సియా వారి శత్రువులు". వీరంతా అపొస్తులులచే, "యావె" వారిచే ఆత్మీయముగా శపించబడినారు (గలతీ. 1:6-10; యిర్మియా 11:1-5; 2 థెస్సలో. 2:9-13; 3:6), ఆత్మీయముగా చంపబడుచున్నారు (లూకా 19:27), కృప నుండి తొలగిపోయారని గ్రహించండి (అపో.కా. 13:40-52; యాకోబు 1:26, 4:5). "యావె" (యెహోవ) వారు "యాషువ" (యేసు) వారు కాదని నమ్మేవారి పాపములు క్షమించబడలేదు (యోహాను 8:24; 15:22 = యెషయా 43:9-13; ప్రకటన 1:18).

**(2).** అపొస్తులులు అన్యులెవరికి సున్నతి చేయలేదు, అన్యులు సున్నతి పొందరాదని ఆజ్ఞాపించారు (అపో.కా. 11:1-18; 15:1-24; గలతీ. 5:1-12, 6:13-16; 1 కొరింథీ. 7:19). కనుక అన్యులు సున్నతి పొందాలని బోధించే వారంతా "మెస్సియా వారి శత్రువులు". వీరంతా కృప నుండి తొలగిపోయారు (గలతీ. 5:1-4). ఇలాంటి వారంతా ఆత్మీయముగా శపించబడినారు (గలతీ. 1:6-10; యిర్మియా 11:1-5), దురాత్మకు అప్పగించబడినారు (2 థెస్సలో. 2:9-13), ఆత్మీయముగా చంపబడినారు (లూకా 19:27).

**(3).** "దేవుడు అనరాదు - ఎలోహిం అనాలి, ప్రభువు అనరాదు - అదోనై అనాలి, ఆమేన్ అనరాదు - హల్లెలూయా అనాలి, పస్కా అనరాదు - ప్రభు రాత్రి భోజనం అనాలి"

ఇలాంటి వారంతా "మెస్సియా వారి శత్రువులు". వీరంతా ఆత్మీయముగా శపించబడినారు (గలతీ. 1:6-10; యిర్మీయా 11:1-5), దురాత్మకు అప్పగించబడినారు (2 థెస్సలో. 2:9-13), ఆత్మీయముగా చంపబడినారు (లూకా 19:27).

**(4).** క్రిష్టియన్ సర్టిఫికెట్ లేని వారంతా (మత్తయి 10:32-42; 2 తిమోతి 2:12-13; 1 పేతురు 4:16-19) "మెస్సియా వారి శత్రువులు". వీరంతా ఆత్మీయముగా శపించబడినారు (గలతీ. 1:6-10; యిర్మీయా 11:1-5), దురాత్మకు అప్పగించబడినారు (2 థెస్సలో. 2:9-13), ఆత్మీయముగా చంపబడినారు (లూకా 19:27).

**(5).** కుల, మత ఆచారాలు (ఉదాహరణకు: పేరు చివర వర్మ, శర్మ, రెడ్డి, నాయుడు, చౌదరి, మహమ్మద్, సింగ్, జైన్, దీపావళి, రాఖీ మొ.వి. అంతేకాదు బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికము, సమర్తి, సారి, బుగ్గ చుక్క, దిష్టి బొట్టు, సిగ్గు బిళ్ళ, బొట్లు, చుట్లు, గాజులు, పట్టీలు, ముక్కు సూరీడు, చెవి - చంద్ర వంక, కాళ్ళ కట్లు మొ.వి పాటించేవారు - "మెస్సియా వారి శత్రువులు". వీరంతా ఆత్మీయముగా శపించబడినారు (గలతీ. 1:6-10; యిర్మీయా 11:1-5), దురాత్మకు అప్పగించబడినారు (2 థెస్సలో. 2:9-13), ఆత్మీయముగా చంపబడినారు (లూకా 19:27).

**(6).** పస్కా మొదలగు పండుగలను (1 కొరింథీ. 5:6-8) 49 సంవత్సరాల ప్రకారం (లేవీయకాండము 25:8-9) లెక్కించని వారు - "మెస్సియా వారి శత్రువులు". వీరంతా ఆత్మీయముగా శపించబడినారు (గలతీ. 1:6-10; యిర్మీయా 11:1-5), దురాత్మకు అప్పగించబడినారు (2 థెస్సలో. 2:9-13), ఆత్మీయముగా చంపబడినారు (లూకా 19:27).

**(7).** మలము తినే నాటు కోళ్లను, వాటి గ్రుడ్లను తినేవారు, మలము తినే పారం కోళ్లను, వాటి గ్రుడ్లను తినేవారు (గలతీ. 2:14; జెకర్యా 8:23; మీకా 4:1-2; యెషయా 66:17; అపో.కా. 26:23; రోమా 3:31; 14:14; 1 తిమోతి 1:3-11) "మెస్సియా వారి శత్రువులు". వీరంతా ఆత్మీయముగా శపించబడినారు (గలతీ. 1:6-10; యిర్మీయా 11:1-5), దురాత్మకు అప్పగించబడినారు (2 థెస్సలో. 2:9-13), ఆత్మీయముగా చంపబడినారు (లూకా 19:27). ఇలా లెక్కిస్తే చాలా ఉన్నాయ్ (మలాకీ 2;11-14).

**గమనిక-4:** మీరు "మెస్సియా" వారికి మిత్రులో - శత్రువులో ఓసారి లేఖనాలను పరిశీలించి చూసుకొండి. "వెలివేస్తారేమోనని" అసత్యాన్ని బోధించే శాస్త్రుల, పరిసయ్యుల సంఘాలను వదలలేక ఆనాటి ఎందరో యూదులు నరకానికి పోయారు (యోహాను 9:22, 35;12:42-43). ఈనాడు మీరు అదే ఉద్దేశంతో ఉన్నారేమో ఆలోచించండి. మీరు జగత్తు పునాదికి ముందుగా ఏర్పర్చబడినవారైతే మీకు పరిశుద్ధత ఏది (అపో.కా. 26:23 = అపో.కా. 10:14)? మీకు ప్రత్యేకత ఏది (2 కొరింథీ. 6:16-18 = లే.కా. 11:1-47)? మీరు దేవుని ప్రజలనుటకు - గురుతులేవి (ని.కా. 31:12-13 = ప్రకటన 5:9-10; 21:14; ఎఫెసీ. 2:20-22)? ఆలోచించండి ఆఖరి తరుణం - జెకర్యా 8:23!